batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

18 సెప్టెంబర్ 2026
శుక్రవారం



2 లో

### మోడి పుట్టిన రోజున వికలాంగులకు

## పరికాలు అందించడం సంతోషకరం



### దివ్యాంగులకు, వృద్దులకు పరికరాలు పంపిణీ చేసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

నిజామాబాద్, బతుకమ్మ : సెప్టెంబర్ 17న సేవా దినంగా భావిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ జన్మదినాన్ని పురస్కరించుకుని దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయక పరికరాలు అందిం చడం ఎంతో అర్థవంతమైన కార్యక్రమమని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

## ఏసీబీకి పట్టించిన పోలీసుల ఆన్ లైన్ ఆర్డర్స్

లంచంతో పాటు ఆన్ లైన్ అర్డర్‌లు ఇవ్వలేక ఏసీబీ ని ఆశ్రయించిన బాధితడు

5 లక్షల లంచం తీసుకున్న సీఐ,ఎస్ఐలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ

7 లో

### తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా

# తీర్చిదిద్దుకుందాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





హైదరాబాద్ , బతుకమ్మ : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అభివృద్ధి చేరడానికి నాలుగు కోట్ల ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందా మన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించు కుని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో ముఖ్య మంత్రి మాట్లాడారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధి అన్ని ప్రాంతాలకు చేరాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు.

2 లో

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా 4 కోట్ల తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు ఈ చారిత్రక సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం మా ప్రజా పాలనకు పునాదులు. సెప్టెంబర్ 17వ తేదీ మన బాధ్యతను కూడా గుర్తు చేసే రోజు అని ఈ చారిత్రక నేపథ్యం, ఉద్యమాల ఫలాలు ప్రజల జీవితాల్లో కనిపించాలన్నారు. రైతుకు భరోసా ఉండాలి, మహిళలు ఆర్థికంగా ఎదగాలి, అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి,పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి, యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం అన్నారు. నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించిందన్నారు.

### ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

# సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

2 లో



## సీఎస్‌సీ డిజిటల్ సేవల ఐడిల బ్లాక్

- కొత్త ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం లేదని ఐడీల నిలిపివేత
- ఇక్కట్లు ఎదుర్కొంటున్న నిర్వాహకులు

2 లో




# శివాజినగర్‌లో వ్యక్తి దారుణ హత్య..!

### కారులో వచ్చి కత్తితో నరికి హత్య

నిజామాబాద్ నగరంలోని శివాజినగర్ లో దారుణం జరిగింది. పట్టపగలు గుర్తు తెలియని వ్యక్తులు ఓ వ్యక్తిని దారుణ హత్య చేశారు. ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. స్థానికంగా ఉన్న గిరిరాజ్ అపార్ట్ మెంట్ వద్ద ఉడికిన మక్క కంకులు విక్రయిస్తున్న వ్యక్తిని కారులో వచ్చిన ముగ్గురు కొబ్బరిబొండలు నరికే కత్తితో దాడి చేసి హతమార్చారు. ప్రజలందరూ చూస్తుండగానే జరిగిన ఈ హత్య కలకలం రేపింది.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ





2 లో



## నిర్మల్ జిల్లా బీజేవైఎం ఇంచార్జిగా అమంద్ విజయ్ కృష్ణ నియామకం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కో–కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణని నిర్మల్ జిల్లా బీజేవైఎం ఇంచార్జిగా నియమించారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు బీజేవైఎం జిల్లా ఇంచార్జిలను గురువారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఇందూరు జిల్లా కేంద్రానికి చెందిన అమంద్ విజయ్ కృష్ణ గతంలో బీజేవైఎంలో వివిధ బాధ్యతలను నిర్వహిస్తూ, నిరంతరం ప్రజా సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతను సంఘటితం చేయడంలో కీలకంగా పనిచేశారు. ఈ సందర్భంగా అమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ, “నన్ను నిర్మల్ జిల్లా బీజేవైఎం ఇంచార్జిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నిర్మల్ జిల్లాలో బీజేవైఎంను మరింత బలోపేతం చేయడానికి, యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేయడా నికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యలపై, విద్యార్థులు, యువత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాను” అని అన్నారు .తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయక త్వానికి, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అమంద్ విజయ్ కృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీఎస్ సీ డిజిటల్ సేవల ఐడిల బ్లాక్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలోని పలు సీఎస్ సీ డిజిటల్ సేవ కేంద్రాలలో అర్థాంతరంగా సేవలు నిలిచిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇక్కట్లు తప్పడం లేదు. భారత ప్రభుత్వం డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వివిధ రకాల ప్రభుత్వ(జీ2సీ), వ్యాపార(బీ2సీ) సేవలందించే వేదిక. ఈ పోర్టల్ ద్వారా గ్రామీణ స్థాయిలో ఎంటర్ ప్రైమ్ న్యూస్ అనే నిర్వాహకులు ప్రజలకు సేవలందించడం దాని లక్ష్యం. ఈ కేంద్రాలలో ఆధార్ సేవలు, ఆయుష్మాన్ భారత్, జీవన్ ప్రనామ్, పాన్ కార్డు, పాస్ పోర్టు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఫైనాన్షియల్ సేవల విభాగానికి వస్తే డీజీపే, బ్యాంకింగ్ సేవలు, రుణాలు, బీమా చెల్లింపులు జరుగుతాయి. యూటిలిటి బిల్లుల విషయంలో విద్యుత్ బిల్లులు,గ్యాస్ బిల్లులు, ఫాస్ట్ ట్యాగ్ రిచార్జీ సేవలను చేస్తారు. విద్యా సేవలకు సంబంధించిన ఫీజుల చెల్లింపులు సీఎస్ సీ డిజిటల్ సేవా పోర్టల్ ద్వారానే జరుగుతున్నాయి. నిర్వాహకులు అధికారిక సేవలు పొందడానికి లాగిన్ చేయడానికి డిజిటల్ సేవా పోర్టల్ ను సందర్శించాల్సి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో సీఎస్ సీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, లాగిన్ విషయంలో ఐడీల బ్లాక్ వస్తుండడంతో నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సీఎస్ సీ నిర్వాహకులు డిజిటల్ సేవల విషయానికి వచ్చేసరికి ఐడీ బ్లాక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. అధికారులే కొత్త ఫ్లెక్సీలు మళ్ళీ మళ్ళీ అదే ఫార్మాట్ లో ఏర్పాటు చేయిస్తూ చేయకపోతే ఐడిలు బ్లాక్ చేస్తున్నారని విమర్శలున్నాయి. జిల్లావ్యాప్తంగా పలు గ్రామాలలో మండల కేంద్రాలలో ఉన్నటువంటి సిఎస్సి డిజిటల్ సెంటర్లలో ఆపరేటర్లు గతంలోనే షాప్ పేరు, సిఎస్సి డిజిటల్ ఇండియా అని కనిపించే విధంగా షాపుల వద్ద లభించే సేవలకు తెలిపే విధంగా ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసుకున్నారు. అయినా కూడా గత రెండు రోజుల నుంచి పలు ఫ్రాంచైజీ సెంటర్ల ను ఐడీలు బ్లాక్ చేసి పెట్టడం వల్ల పలుచోట్ల సేవలకు అంతరాయం కలిగింది. ఇలా చేయడం వల్ల తాము జీవనోపాధి కోల్పోవడం జరుగుతుందని, ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం ఒక్కరోజు పని కానీ లొకేషన్ ట్యాగ్ చేయడం అందులో సాంకేతిక లోపాల వల్ల టాగింగ్ లేట్ అవ్వడం జరుగుతుందని పలువురు సెంటర్ నిర్వాహకులు వాపోతున్నారు. లాగిన్ ఐడీలను యధావిధిగా పునరుద్ధరించి ఆపరేటర్లకు జీవనోపాధిలో భాగస్వామ్యం కావాలని సెంటర్ నిర్వాహకులు జిల్లా సిఎస్సి సెంటర్ మేనేజర్ ను కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా మేనేజర్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. తమకు పై నుంచి ఆదేశాలున్నాయని, కొత్తగా ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహుకులకు చెబుతున్నట్లు తెలిసింది. గ్రామీణ స్థాయిలో సేవలందిస్తున్న సీఎస్ సీల నిర్వాహకులను వేదించడం సరికాదని నిర్వాహకులు వాపోతున్నారు...

# మోడి పుట్టిన రోజున వికలాంగులకు పరికాలు అందించడం సంతోషకరం

దివ్యాంగులకు సానుభూతి కాదు అవకాశాలు, అండు బాటు, గౌరవం, సాధికారత అవసరమని ఎంపీ స్పష్టం చేశారు. సహాయక పరికరాలు వారి స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి సాధనాలని పేర్కొన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రూ.2.10 కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు 1000 మంది దివ్యాంగులు, వయోవృద్ధులకు వివిధ రకాల సహాయక పరికరాలు అందించడం ద్వారా ప్రయోజనం చేకూరనుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 19 రకాల సహాయక పరికరాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి సహకరిస్తున్న కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్ కి ఎంపీ అర్వింద్ ధర్మపురి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహాయం మరింత చేరువ అవుతోందన్నారు. నిజామాబాద్ నార్త్, ఆర్మూర్, బోధన్, జగిత్యాల కోరుట్ల ప్రాంతాల్లో ఇప్పటికే సుమారు 1000 మంది దివ్యాంగులను గుర్తించామని, మిగిలిన అర్హుల గుర్తింపు ప్రక్రియను కూడా కొనసాగిస్తామని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఉన్న అర్హులెవరూ ప్రభుత్వ సహాయానికి దూరం కాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, స్రవంతి రెడ్డి, ప్రమోద్, కార్పోరేటర్లు నాగొల్ల లక్ష్మీనారాయణ, సుధా, మురళి, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, మహిళా శిశు వికలాంగుల శాఖ జిల్లా అధికారి సౌందర్య, అలింకో ప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల పరిశీలన

భీమ్ గల్, బతుకమ్మ :పట్టణంలో వినాయక నిమజ్జనానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను మున్సిపల్ పాలకవర్గం, అధికారులు గురువారం పరిశీలించారు. ఇందులోభాగంగా రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సంయుక్తంగా మున్సిపల్ అధికారులు పరిశీలన నిర్వహించారు. నిమజ్జనం జరిగే రాగన్నకట్ట, కప్పలవాగు ప్రాంతాలను పరిశీలించి అక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. వినాయక నిమజ్జనానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బోదిరే నాగమణి స్వామి, కమిషనర్ డి. గజానంద్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన రూట్ మ్యాప్‌ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలం రవి, ప్రజాప్రతినిధి జై జై నర్సయ్య, సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పఠాని కృష్ణ, రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసీలార్ శ్రీనివాస్, అశ్విని బాబు, ఎస్ఐ తిరుపతితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు





నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ఈ వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఆర్మల నర్సారెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాజినగర్ లో వ్యక్తి దారుణహత్య..!

స్థానిక 2వ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. స్థానికంగా సీసీటీవీ పుటేజిలను పరిశీలించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. నగరంలో పట్టపగలు జరిగిన హత్యతో జనాలు ఉలిక్కిపడ్డారు.



**హతుడు యూట్యూబర్ వైష్ణవిని హత్య చేసిన కేసులో నిందితుడు**

శివాజినగర్ లో దారుణహత్యకు గురైన వ్యక్తిని చిత్తరి హరిబాబుగా గుర్తించారు. హరిబాబుపై భార్య వైష్ణవిని హత్య చేసిన కేసులో నింది తుడని తేలింది. 17 మార్చి 2026న హరిబాబు తన భార్య అయిన యూట్యూబర్ వైష్ణవిని కత్తితో పొడిచి చం పాడు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రా మంలో జరిగిన ఈ హత్య ఆనాడు కలకలం రేపింది. గంధం వైష్ణవి హరిబాబు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వైషూ అమ్మ పేరుతో వైష్ణవి యూట్యూబర్ గా సుపరి చితురాలు. దాదాపు 50 వేల మంది సబ్ స్క్రైబర్లు ఉన్న వైష్ణవి గర్భిణీగా ఉండగా భర్త హత్య చేయడం సంచలనం రేపింది. కుటుంబ తగాదాలు, వరకట్న వేదిం పులే కారణ మని ఆనాడు పోలీసులు తేల్చారు. ఈ కేసు లో హరిబాబు ఇటీవలనే బెయిల్ పై విడుదలై నిజామా బాద్ లో తలదా చుకుంటున్నట్లు తెలిసింది. వైష్ణవి హత్య జరిగిన నాడే కుటుంబ సభ్యులు హరిబాబుపై బెదిరిం చారని వాదనలు న్నాయి. బెయిల్ పై విడుదలైన హరిబా బు ఎవరికి తెలియ కుండా నిజామాబాద్ లో ఉంటున్నా డని గుర్తించి పక్కా రెక్కీ నిర్వహించి హతమార్చారని పోలీసులు పేర్కొంటున్నారు. హత్యకు పాల్పడింది ఎవరనేది గుర్తించేందుకు ప్రయత్ని స్తున్నారు. కారులో వచ్చిన నలుగురు వ్యక్తుల మొఖాలు కనిపించకుండా మాస్క్ ధ రించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. స్థాని కంగా సీసీటీవీ పుటేజిల పరిశీలన కొనసాగు తుంది.తల్లి చెంతనే ఉండగానే దుండగులు హరిబాబు ను దారుణంగా హత్య చేయడం జరిగినట్లు సమాచారం.

**నాకు శిక్ష పడకుండా కాపాడండి**

**పోలీస్‌లకు లొంగి పోకముందు వీడియో విడుదల**

**యూట్యూబర్ వైష్ణవి సోదరుడు సంతోష్**

నిజామాబాద్ జిల్లా కేంద్రం లో గురువారం హరి బాబు హత్య చేసిన సంతోష్ పోలీసులకు లొంగిపోయే ముందు సోషల్ మీడియా లో సెల్ఫీ వీడియో విడుదల చేసారు. నా చెల్లి పరిస్థితి మరొకరికి రావొద్దనే హత్య చేచినట్టు వెల్లడి. తాను కారు లో కత్తులతో తిరిగింది వాస్తవం కానీ అనుకోకుండా ఈ రోజూ హరి కనిపించడం తో హత్య చేసిన్నట్టు ఒప్పుకోలు. ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశించి ఎదురు చూశా.. కానీ జరగలేదు. నిజామాబాద్ కి వచ్చినప్పుడు హరిబాబు కనిపించడంతో తన వద్ద ఉన్న కత్తులతో హత్య చేసినట్టు వెల్లడి. తనకు సపోర్ట్ చెయ్యాలని, శిక్ష పడకుండా చూడాలని మద్దతు ఇవ్వాలని తనకు భార్యా, పిల్లలు ఉన్నట్టు కంట తడీ పెట్టుకున్నారు. వైష్ణవి సోదరుడి సెల్ఫీ వీడియో. సోషల్ మీడియా లో వైరల్ అయింది.. పోలీసులకు లొం గిపోతున్నట్టు వీడియో లో ప్రకటన కారు లో ఉన్నప్పుడు తీసినట్టు గా ఉంది.

# తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం

1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం అధికారికంగా భారతదేశంలో అంతర్భాగమైందని,రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం అని అందుకే సెప్టెంబర్ 17ను మనం ప్రజా పాలన దినోత్సవం?గా జరుపుకుంటున్నామన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల మాటకు విలువ ఇవ్వడం?వారి సమస్యలకు పరిష్కారం చూపడం. వారి హక్కులను కాపాడడం. ప్రభుత్వ వనరులు అందరికీ చేరేలా చూడడం. అదే స్ఫూర్తితో ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజా పాలన కొనసాగిస్తున్నామన్నారు.

## మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




భీమ్ గల్, బతుకమ్మ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమ్ గల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బోదిరే నాగమణి స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతంతో పాటు తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. గజానంద్, వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చంటి లతా నర్సయ్య, కౌన్సిలర్లు అంజుమ్ అలీ, సందీప్, సంగ్య నాయక్, ప్రజాప్రతినిధులు అనంతరావు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజా పాలన దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

**ఎంపీడీఓ ఆఫీస్ లో......**

**ఎంపిడీఓ ఆఫీస్ లో ప్రజా పాలన దినోత్సవం**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీడీవో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమస్యలు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ ఈ రమేష్ ఏపీ ఓ నరసయ్య, ఏపీఎం ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రుద్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బిజెపి పార్టీ శ్రేణులు జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్ , జిల్లా నాయకులు కటిక రామరాజు, మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, ఉపాధ్యక్షులు జీలకర్ర విజయ్ , భోజిగౌండ అనిల్, బేగరి వినోద్ కుమార్, మండల సీనియర్ నాయకులు పార్వతి మురళి, వెంకటేశ్వర గుప్తా, చిదురా మహిపాల్, మహిళా మోర్చా అధ్యక్షులు, ఇత్తడి నాగరాజకుమారి, గోంటి కళ్యాణి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు, బేగరి శివప్రసాద్, బేగరి సాయికుమార్, ఎర్రోళ్ల శంకర్, గంగాధర్, బూత్ అధ్యక్షులు గొల్ల శంకర్, వెంకటేష్, బైండ్ల సంజీవ్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కేసీఆర్ కుటుంబం ఆక్రమించిన ప్రభుత్వ భూములను పేదలకు ఉద్యమకారులకు పంచాలి

తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

హైదరాబాద్, బతుకమ్మ : సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు అని, హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం జరిగిన సందర్భాన్ని చారిత్రక వాస్తవాల నేపథ్యంలో అర్థం చేసుకోవాలని శాసనమండలి సభ్యులు, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లిలోని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమమే సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం జరిగిన విషయాన్ని తిరిగి ప్రజల చర్చలోకి తీసుకొచ్చిందన్నారు. 1989లో 'మా తెలంగాణ' పత్రిక ఆవిష్కరణతో తెలంగాణ చరిత్ర, అస్తిత్వంపై చర్చ ప్రారంభమైందని, 1996లో వరంగల్‌లో జరిగిన సమావేశం తరువాత తెలంగాణ వాదం ప్రజల్లోకి వెళ్లిందని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17ను కేవలం సైనిక చర్య ఫలితంగా చూడటం సరికాదని, నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటాల పాత్రను విస్మరించలేమన్నారు. మతపరమైన కోణంలో ప్రచారం చేస్తూ తెలంగాణలోని గంగా-జమునా తహజీబ్‌కు భంగం కలిగించే ప్రయత్నాలు చేయడం తగదన్నారు. ప్రజలు కోరుకున్నది ప్రజాస్వామిక పాలన, ప్రజాస్వామిక సమాజమని,



ఆ లక్ష్యాల సాధన కోసం పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములపై జరుగుతున్న చర్చ నేపథ్యంలో.. కేసీఆర్ కుటుంబం పేర్లతో అక్రమంగా ఉన్నట్లు తేలిన ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, భూమిలేని పేద దళితులకు, తెలంగాణ ఉద్యమకారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తిగా ఉన్న ప్రభుత్వ భూములు కొద్దిమంది చేతుల్లో ఉండకుండా సామాజిక న్యాయం కోసం వినియోగించాలన్నారు. నాటి నిజాం వ్యతిరేక పోరాటం నుంచి సీమాంధ్ర పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ ఉద్యమం వరకు ప్రజాస్వామిక తెలంగాణ కోసం జరిగిన పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు.

## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో

# బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుజన లెఫ్ట్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు తెలంగాణలో జరుగుతున్న భూ దోపిడీ, భూ మాఫియాకు వ్యతిరేకంగా బహుజన శ్రామిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు, పటేల్,



పట్వారీ, దేశ్‌ముఖ్‌ల దాష్టీకానికి వ్యతిరేకంగా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం రజాకార్లు, అనంతరం నెహ్రూ సైన్యాలు జరిపిన కాల్పుల్లో సుమారు నాలుగు వేల మంది కమ్యూనిస్టు పార్టీ గెరిల్లా యోధులు అమరులయ్యారని తెలిపారు. నాటి పోరాటం భూస్వామ్య దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిందని, నేడు కూడా భూమి, ఉపాధి, విద్య, వైద్యం, సామాజిక న్యాయం వంటి సమస్యలపై బహుజన శ్రామిక ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రభుత్వ భూములు, పేదలకు కేటాయించిన భూములు, దేవాదాయ-- ధర్మాదాయ భూములు, వక్ఫ్ భూములు తదితర ప్రజా ప్రయోజన భూములను రక్షించడంతో పాటు, భూ దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో బహుజన శ్రామిక ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ రాజ్యాధికారం కోసం ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ఉపాధ్యక్షులు కాంబ్లే మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి. జగదీష్, బీడీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తల్లారే సంజయ్, బిడిఎస్ఎఫ్ జిల్లా నాయకులు బి.నరేందర్,లాజర్, నగర నాయకులు కపిల్, అజీజ్, రాధా సాయి నాథ్, దామోదర్, లక్ష్మి ,చందా తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవో జిల్లా కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించు కొని టిఎన్జీవో జిల్లా కార్యాలయ ఆవరణలో గురువారం ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, ,రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్,జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు సంజీవయ్య, జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ కార్యదర్శి మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, రాజేశ్వర్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, క్లాస్ ఫోర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోతె లో పైనీర్ హార్వెస్టింగ్ ప్రోగ్రాం

వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని మోతె గ్రామం లో పీ హెచ్ ఐ పైనీర్ కంపెనీ మక్కా హార్వెస్టింగ్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా కంపెనీ వారు పీ హెచ్ ఐ వెరైటీ, పి.35105 దానిపై నిర్వహించడం జరిగిందన్నారు. మోతె గ్రామ రైతు డోల్ల రాజేశ్వర్ రెడ్డి తోటలో అధికంగా 35క్వింటల్ల దిగుబడి వచ్చిందని కంపెనీ డోల్ల రాజేశ్వర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిదులు, మోతె గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వేల్పూర్ లో ఘనంగా విమోచన దినోత్సవం

వేల్పూర్, బతుకమ్మ మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాని మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తిని, జాతీయ సమైక్యత ని, తెలంగాణ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. అనంతరం ఒకరినొకరు మిఠాయిలు పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ కాన్స్టెన్సీ కన్వీనర్ మల్కన్న మోహన్, జిల్లా కార్యదర్శి నోముల నర్సారెడ్డి, వేల్పూర్ మాజీ సర్పంచ్ తీగల మోహన్, మండల ఉపాధ్యక్షుడు జిల్లా ప్రవీణ్, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూతు అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేర్ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర ప్రయోగ ప్రదర్శన




ఇందూర్, బతుకమ్మ : కేర్ డిగ్రీ కళాశాలలో బీజెడ్ సి చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకులు ఆస్మ ఆధ్వర్యంలో జంతు శాస్త్ర ప్రయోగ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బన్సల్ కళాశాల డైరెక్టర్ మేకల లక్ష్మణ్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించగా, కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ లు పాల్గొన్నారు. విద్యార్థులు దాదాపు 15 రోజులుగా జంతుశాస్త్ర విషయ పరిజ్ఞాన మాడల్స్ ని స్వయంగా తమ స్వహస్తాలతో తయారుచేసి ప్రదర్శించడం జరిగిందని కళాశాల డైరెక్టర్ నరాలు సుధాకర్ తెలిపారు. ఈ సంద ర్భంగ ముఖ్య అతిథి మేకల లక్ష్మణ్ మాట్లాడుతూ ఇటువంటి ప్రయోగ ప్రదర్శన కార్యక్రమాలు విద్యార్థుల్లో నిగూఢమైన మేధా శక్తిని బయటకు తీస్తదని అన్నారు. విద్యార్థులకు కేవలం చదవడంతో పాటు ఇటువంటి ప్రయోగపూర్వకమైన కార్యక్రమాలు చేపడితే జీవితాంతం వారికి ఆ విషయం జ్ఞాపకం ఉంటుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో తమను భాగస్వామి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో నిజామాబాద్ నగరంలోని వివిధ జూనియర్ కళాశాలల విద్యార్థులను ఆహ్వానించి వారికి జంతుశాస్త్ర విషయ పరిజ్ఞానం పైన అవగాహన కల్పించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ గోరంట్యాల నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బాధ్యులు శంకర్, సందేశ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కల్పిత నాయకడు పుస్తకం రచయిత హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహన చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో అన్ని ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ. ప్రపంచ దేశాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవిస్తుంటే ఆయన విగ్రహాలు పెడుతుండగా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి ఆయనను ఒక కల్పిత నాయకుడు అంటున్న హమారా ప్రసాద్ ఒక మూర్ఖుడు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావిని ఈ విధంగా మాట్లాడడం సిగ్గుచేటని ఇలాంటి వారు సమాజంలో ఒక చీడపురుగాని వీడిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గైని గంగారం, బంగారు సాయిలు, షేక్ హుస్సేన్,విజయ్ కుమార్ దళిత సంఘాలు అన్ని కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ లైన్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు స్వీట్ ప్యాకెట్స్, నోట్ బుక్స్ లు , పెన్ లు పంపిణీ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) శుభం ప్రకాష్ , నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ , ఎ.ఆర్. ఎ.సి.పి కృష్ణ , ట్రాఫిక్ ఎ.సి.పి మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , సి.ఐ లు , ఆర్.ఐ లు , ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది , ఐటి కోర్ , సెంట్రల్ కాంప్లె సెల్ , స్పెషల్ బ్రాంచ్ , సిసిఆర్.బి , సైబర్ క్రైమ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు హాజరై భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విశ్వ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, విశ్వకర్మ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏర్గట్లలో ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్న విశ్వకర్మ జయంతి

### ఏర్గట్ల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో

ఏర్గట్ల,బతుకమ్మ;మండల కేంద్రం బట్టపూర్ రోడ్డు వైపు నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నూతన దేవాలయం వద్ద ఏర్గట్ల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు రాజారపు నర్సయ్య,కోశాధికారి రాజారపు నరేష్,చే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఫోటోలకు పూలమాలలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి విశ్వకర్మ జయంతి ని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షుడు రాజారపు నర్సయ్య,కోశాధికారి రాజారపు నరేష్,కార్యదర్శి పరికిపండ్ల నరేష్,ఏర్గట్ల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షుడు అక్కునూరు గంగాధర్,అక్కునూరు బెహరన్ ప్రసాద్,అక్కునూరు అంజయ్య,అక్కునూరు మధు, రాజారపు సతీష్,రాజారపు నవీన్,రాజారపు లక్ష్మి నారాయణ,ఏర్రాజి భూమయ్య, మెండోరా నర్సయ్య,రాజారపు నరేందర్,రాజారపు నరహరి,రాగి రమేష్,రాగి నారాయణ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ అమలు చేయాలి

### పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్



హైదరాబాద్, బతుకమ్మ : 2003 సంవత్సరంలో నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయా లని కోరుతూ 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి ప్రతినిధులు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుని కలిసి వినతిపత్రం సమర్పించా రు. ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 2003 ఉద్యోగ, ఉపాధ్యాయు లకు పాత పెన్షన్ విధానా న్ని వర్తింపజేసిన విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా రేపు నిర్వహించనున్న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో కమిటీలకు అతీతంగా 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ వినతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సానుకూ లంగా స్పందించి నట్లు సమితి నాయకులు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో మాడవేడి వినోద్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సంతోష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి రేండ్ల రాజేష్, సచివాల య కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, నాయకులు విజయ్ కుమార్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గణేష్ మండపాలను జియో ట్యాగింగ్ అనుసంధానం

### సీసీ కెమెరాల నిఘాలో గణేషం నవరాత్రి ఉత్సవాలు
### గణేష్ నిమజ్జనానికి పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు
### పోలీస్ కమీషనర్ సాయిచైతన్య వెల్లడి

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ మండపాల పై పోలీసుల నిఘా వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతుందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వెల్లడించారు. గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలతో పాటు వాటి పరిసరా ప్రాంతాల్లోను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కార్యచరణ ప్రణాళికతో పోలీస్ కమీషనరేటు పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు పోలీస్ భద్రత కల్పించడం జరుగుతుందని సీపీ తెలిపారు. నిజామాబాద్ కమీషనరేటు పరిధి లో మొత్తం 5681 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధి లో 2545 విగ్రహాలు,ఆర్మూర్ డివిజన్ పరిధిలో 1959 విగ్రహాలు, బోధన్ డివిజన్ పరిధిలో 1177 విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గణేష్ విగ్రహాలకు భద్రత కల్పించడం కోసం వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా విగ్రహాల ఏర్పాటుకు అవసరమయిన పోలీస్ అనుమతుల కై గణేష్ నవరాత్రి నిర్వహాకులు సంబంధిత పోలీస్ స్టేషన్ వెళ్లకుండా ఆన్ లైన్ విధానం ద్వారా ధరఖాస్తు చేసుకున్న గణేష్ నవరాత్రి నిర్వహాకుల కు విగ్రహా ఏర్పాటుకు స్థానిక పోలీసులు అనుమతులను మంజూరు చేయడం జరిగిందన్నారు.పోలీసులు గణేష్ మండపాలకు కల్పించడంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో ఏర్పాటు చేసిన ప్రతి గణేష్ విగ్రహాన్ని జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో సెక్టార్ ల వారి పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది తమ సెక్టార్ పరిధిలోని గణేష్ నవరాత్రులు నిర్వహించే గణపతి మండపాలను క్షేత్ర స్థాయిలో నందర్శించి వారి వద్దనున్న ట్యాబ్ ల ద్వారా సంబంధిత గణేష్ మండపాల చిత్రాలను తీసుకోవడంతో పాటు మండపాల నిర్వహాకులకు నంబందించి పూర్తి నమాచారాన్ని సేకరించి పోలీస్ వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్ర స్థాయిలో జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. 24 గంటలు బ్లూకోర్ట్స్ సిబ్బంది పర్యవేక్షణ జరుపుతుందన్నారు. పెట్రో



కార్ సిబ్బంది ప్రతిరోజు మూడు షిఫ్టుల వారిగా మూడు పర్యాయాలు మండపాలను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధ్యాయం చేస్తూ భద్రత విషయంలో నిర్వాహకులకు సూచనలు చేస్తూ మండపాల వారిగా జారీ చేసినా పాయింట్ బుక్కు లో సెక్టార్ పోలీసు సిబ్బంది సంతకము చేయడం జరుగుతుంది. నిమజ్జనానికి సి.సి కెమెరాల ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ లో ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్ లో దాదావు 100 సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని,. ఈ కెమెరాలు ఐ.పి టెక్నాలజీ తో రూపొందించడం జరిగిందన్నారు. ఈ సి.సి టివిలు 24 శ 7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటుందన్నారు.

# నవ భారత నిర్మాత ప్రధాని నరేంద్ర మోదీ

### స్నేహ సొసైటీలో ప్రధాని పుట్టిన రోజు వేడుకలు..

ఇందూరు, బతుకమ్మ : నవభారత నిర్మాత, దేశ ప్రగతి దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా స్పష్టం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని గంగస్థాన్లో గల స్నేహ సొసైటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 13 సంవత్సరాలు సీఎంగా, 12 ఏళ్లు ప్రధానిగా సేవలందిస్తూ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. ప్రపంచంలోనే దేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నారని కొనియాడారు. అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ " ఆశీర్వాద దీపం" కూడా వెలిగించారన్నారు. ప్రజాసేవ కోసం



ఆయన జీవితం అంకితం చేశారని తెలిపారు. సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రధాని మోడీ పుట్టిన రోజుతో పాటు తెలంగాణ విమోచన దినం, విశ్వ కర్మ జయంతి కూడా ఉందని గుర్తుచేశారు. నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొందిన రోజ న్నారు. ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకొని స్నేహ సొసైటీ లోని



విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అంతకుముందు విద్యార్థు లతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చెరలో తెలంగాణ రాష్ట్రం

### సెప్టెంబర్ -17 జాతీయ సమైక్యతా దినోత్సవమే మనకు పోరాట స్ఫూర్తి
### బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నిజామాబాద్, బతుకమ్మ : హిరసాత్మక ఇందిరమ్మ రాజ్యం పేరుతో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ నిరంకుశ చెరలో తెలంగాణ రాష్ట్రం మగ్గుతోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరంలోని తెలంగాణ భవన్ లో గురువారం సెప్టెంబర్ -17 జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను విముక్తం చేయదానికి మరో పోరుకు సమాయత్తం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపు నిచ్చారు. ఈ రోజు సెప్టెంబర్ 17, జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి తెలంగాణ బిడ్డలు అడుగుపెట్టిన రోజు ఇది అని ఆయన పేర్కొన్నారు. కొంతమంది దీనిని విమోచనమని, విలీనం అని అన్నా, వేలాది మంది ఆనాటి రాచరిక వ్యవస్థపై పోరాటం చేసి ప్రాణాలు



అర్పించిన విషయాన్ని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఆనాటి పోరాట యోధులకు, అమరవీరులందరికీ బీ ఆర్ఎస్ పార్టీ తరపున శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నానన్నారు. తెలంగాణ అంటేనే త్యాగాల గడ్డ, పోరాటాల అడ్డా అని ఆయన అభివర్ణించారు. ఆనాటి సాయుధ రైతాంగ పోరాటం నుంచి మొదలుకొని 1969 తెలంగాణ ఉద్యమం, ఆ తర్వాత జరిగిన కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమం... అన్నింటినీ తెలంగాణ చూసిందన్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగి, రావి నారాయణరెడ్డి వంటి అద్భుతమైన అమరవీరులకు ఈ తెలంగాణ జన్మించిందన్నారు. కేసీఆర్ పోరాట దీక్ష ఫలించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం ద్వారా ఆరు దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరాయన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం లో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. కానీ కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి చేసింది శూన్యమని జీవన్ రెడ్డి విమర్శించారు.



ఎన్నికల హామీలు ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 వాగ్దానాలను ఎగనామ పెట్టి ప్రజలను నట్టేట్లో ముంచారని, ఇదేమి అన్యాయం అని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి చిత్ర హింసలపాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా కేసీఆర్ ఫ్యామిలీపై కక్ష సాధింపులు, ఉద్యమ కారులకు వేధింపులకు పాల్పడుతున్నారని జీవన్ రెడ్డి పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వ ఉన్మాద చర్యలు పరాకాష్టకు చేరాయని ఆరోపించారు. తెలంగాణలో మరోసారి సంక్షేమ, అభివృద్ధి రాజ్యం రావాలని, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామిక రాజ్యం రావాలని కేసీఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి రాక్షస సర్కార్ ను తరిమికొడితేనే తెలంగాణకు అసలైన స్వేచ్ఛ అని ఆయన అన్నారు. సెప్టెంబర్ -17 జాతీయ సమైక్యతా దినోత్సవమే మనకు పోరాట స్ఫూర్తి కావాలన్నారు. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి నేడు పోరాటం చేయవలసిన అవసరం ఉన్నదని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ విఠల్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాజిరెడ్డి జగన్ ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్‌కు వ్యతిరేకంగా నిరసన





బీర్కూర్ , బతుకమ్మ : హమారా ప్రసాద్ ఒక తెలివిలేని హౌలే గాడని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న పేర్కొన్నారు. ఈ సందర్బంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రంలో గల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కల్పిత నాయకుడని, అయనపై తాను పుస్తకం రాస్తానని సోషల్ మీడియా ద్వారా ప్రకటించిన అంబేద్కర్ వ్యతిరేకి హమారా ప్రసాద్ కు వ్యతిరేకంగా బీర్కూర్ – బాన్సువాడ ప్రధాన రహదారిపై గురువారం ధర్నా, రాస్తారోకో నిర్వహించి, హమారా ప్రసాద్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ కు పూల మాల వేసి ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్బంగా గంగన్న మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ వెంటనే తన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 32 డిగ్రీలు చేసిన అంబేద్కర్ గురించి ఒక్క డిగ్రీ కూడా దిక్కులేని హమారా ప్రసాద్ విమర్శలు అవివేకమని, దళిత సంఘాల ఉద్యమం నేపథ్యంలో హమారా ప్రసాద్ ను ఉత్తుత్తి అరెస్ట్ చేశారని, అది అరెస్ట్ చేయడం కాదని, అయనను దళిత సంఘాలు, అంబేద్కర్ అభిమానుల నుండి ప్రభుత్వం రక్షణ కల్పించిందన్నారు. హమారా ప్రసాద్ వెనుక ఎంతటి శక్తి ఉందో వెంటనే బహిరంగ పర్చాలని, అయనతో మాట్లాడిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ లతో పాటు మనువాదుల అంతుచూస్తామని హెచ్చరించారు. హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షిస్తేనే మరొకరు భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్, అదేవిధంగా మహనీయులపై విమర్శలు చేసేందుకు భయపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, కుర్రి కృష్ణ, ప్రవీణ్ గౌడ్, దళిత నాయకులు వెండి యాదవ రావు, కొరిమె రఘు, బంగారు రవి, నల్లజెరు బాలరాజు, మెక్క రమేష్, లింగమయ్య, పట్వారి గంగారాం, నీరడి రాములు, బోయి చిన్న సాయిలు, పిడుగు బసంత్, మెక్క శివరాజ్, శంకర్, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏర్గట్ల బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



ఏర్గట్ల,బతుకమ్మ, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్గట్ల మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఏలేటి నారాయణ రెడ్డి మాట్లాడుతూ,1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనం కావడం జరిగింది.భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత తెలంగాణలో నిజాం రాజు తెలంగాణను భారత దేశంలో విలీనం చేయకుండా స్వతంత్ర దేశంగా ఉంటానని భీష్మించుకొని నిజాం రాజు తెలంగాణ ప్రజలను చిత్రహింసలు పెట్టడం జరిగింది భర్త ముందే భార్యలను వ్యవస్థరాలు చేసి అత్యాచారం చేయడం జరిగింది. భార్యల ముందు భర్తలను చంపడం జరిగింది. అంతేకాకుండా బొట్టు పన్ను జుట్టు పన్ను విధించడం జరిగింది. వీరి అరాచకాలకు ఎదుర్కోవడానికి ఒక చాకలి ఐలమ్మ దాశరధి కృష్ణమాచార్య షోయబుల్లాఖాన్ రావి నారాయణరెడ్డి దొడ్డి కొమరయ్య ఇలాంటి వీరులు ఎందరో నిజాం రాజుని ప్రతిఘటించారు దాని ఫలితంగా అప్పటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో సైనిక చర్య చేపట్టడం జరిగింది. హైదరాబాద్ నగరాన్ని నలుదిక్కుల నుండి సైనిక చర్యతో దిగ్బంధించడం జరిగింది. అప్పుడు నిజాం రాజు వీధిలేని పరిస్థితిలో తల్గొగ్గి తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడం జరిగింది. అప్పటినుండి మన నుంచి విడిపోయిన కర్ణాటకలోని కొన్ని జిల్లాలు మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలు సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించుకుంటున్నారు మన తెలంగాణలో మాత్రం ఎంఐఎం కు తరలి ఎంఐఎంకు మోకరిల్లుతో తెలంగాణ విమోచన దినోత్సవం అయితేనేమి విలీన దినోత్సవం స్వాతంత్ర దినోత్సవము అయితే నేమి ఇక్కడి ప్రభుత్వాలు నిర్వహించడం లేదు భారతీయ జనతా పార్టీ తరపున ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని ఎమ్మార్వో కి మెమోరం ఇవ్వడం జరుగుతుంది కానీ ఇంతవరకు అమలు చేసిన దాఖలాలు లేవు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగరంగ వైభవంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం గా అధికారికంగా జరుపుకుంటాం రజాకార్లు చేసిన కృత్యాలు ప్రజలకు తెలియజేస్తాం అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన

# పాలక వర్గాలపై పోరాటాలు నిర్మించాలి

### యూపిఐ చార్జీలు విధించడం సిగ్గుచేటు, వెంటనే ఉపసంహరించుకోవాలి.

### సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు




సిరికొండ, బతుకమ్మ :ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన పాలక వర్గాలపై బలమైన పోరాటాలు నిర్మించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో లో మూడవ రోజు నిర్వహించిన రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల సందర్బంగా ఆయన మాట్లాడారు.
కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజల పట్ల తీవ్రమైన పన్నులను పెంచుతు అధికభారం వేస్తు పెట్టుబడిదారులకు లాభలు చేకూరుస్తున్నాడన్నారు. నోట్ల రద్దుతో నల్లధనం బయటికి వస్తుందనే పేరుతో ప్రజల డబ్బులు అంతా బ్యాంకులకు వచ్చేలా కుట్రలు పన్నారని అన్నారు . పెద్ద నోట్ల రద్దు వల్ల పేదలు మరింత పేదలుగా, సంపన్నులు మరింత సంపన్నులుగా మారి అన్నమో రామచంద్రానాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ జిఎస్టి, స్టేట్ జిఎస్టి అంటూ జీఎస్టీ పేరుతో ప్రజల వద్ద పన్నులతో చావబాది మరింత అగాధములోకి నెట్టాడన్నారు.
నగదురహితం అంటూ యూపిఐ నగదు రహిత లావాదేవీల పేరుతోనే ప్రజలకు అలవాటు చేసి నిసిగ్గుగా ప్రస్తుతం యుపిఐ లావాదేవీల చెల్లింపులపై కూడా పన్నులు విధిస్తూ కొత్తగా నిర్ణయం తీసుకోవడం కేంద్ర ప్రభుత్వం ధ్వంధ్వ నీతికి నిదర్శనం అన్నారు. జూపే చెల్లింపులపై పన్నులు విధించడంతో చిరు వ్యాపారులు ఉద్యోగులు, మధ్యతరగతి వర్గం ప్రజానీకం, పేదలు తీవ్రంగా నష్టపోయి పేదవారిగా మారే అవకాశం ఉందన్నారు. రైతంగం ఢిల్లీ వేదికగా పోలీసు యంత్రం ద్వారా ఉక్కు పాదంతో అణిచివేశారన్నారు,. మోడీ ప్రభుత్వం ఇలాగే ప్రవర్తిస్తే ప్రజాఉద్యమలతో తగిన బుద్ధి చెప్తామన్నారు. రాష్టంలో అధికారంలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపారు అన్నారు. కేసీఆర్ చేసినట్టుగా కాంగ్రెస్ రైతులకు ఏమాత్రం చేయడం లేద అన్నారు. రైతులకు భరోసాను ఇవ్వడంలో మీనామేశాలు లెక్కిస్తున్నారు. పొడుభూముల విషయం లో హక్కులు కల్పిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని తీవ్రంగా విమర్శిం చారు. ప్రజలు సంగటితం అయి పాలక వర్గాల విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవ సరం ఉన్నదని వారన్నారు. బలమైన పోరాటాలు వస్తేనే ప్రజల మౌలికమైన సమస్యలు పరిష్కారం అవుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ రోజు ఫస్ట్ క్లాస్ "భూగోళ చరిత్రను సీపీఐ (ఎం. ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, "కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక " ను జీ భారవ్ గా బోధించారు. ఈ కార్యక్రమం లో సెక్రటేరియట్ సభ్యులు కెచ్చల రంగయ్య,కట్ట రమా ,వి ప్రభాకర్ ,వి కృష్ణ,చిన్న చంద్రన్న ఎం కృష్ణ,సూర్యం,హన్మేశ్, ఎస్. ఎల్ పద్మ,రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ ,బి రాము,జి రామయ్య, సీ వై పుల్లయ్య, నందిరామయ్య, జిల్లా నాయకులు,ఆర్ రమేష్ బి దేవరం,నాయకులు ఆర్ దామోదర్,బి బాబన్న కిషోర్ రమేష్,రమ ,సత్తెమ్మ,పుష్ప,జమున,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర ప్రసాద్ పై

# దేశద్రోహం కేసు నమోదు చేయాలి...



రుద్రూర్, బతుకమ్మ : అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని రుద్రూర్ మండల కేంద్రంలోని దళిత ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో గురువారం దళిత సంఘాల నాయకులు సీఐ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, భారత రాజ్యాంగాన్ని తప్పుబడుతూ మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామపం చాయతీ వద్ద గురువారం రేషన్ లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ మచ్కూరి రమేష్ పంపిణీ చేశారు. ప్రభుత్వం పంపిణి చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్యాణ్, జిపిఓ ప్రమీల, జీపీ కార్యదర్శి గౌస్, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రావణి, వార్డు సభ్యులు గోపి, సాయిలు , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు

నందిపేట్ బతుకమ్మ. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఈరోజు నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్ ఆధ్వర్యంలో వివేకానంద చౌరస్తాలో భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ 200 సంవత్సరాల బ్రిటిష్ అరాచక పాలన నుండి మన భారతదేశానికి 1947 ఆగస్టు 15 రోజున స్వతంత్రం సిద్ధించిన దేశంలోని అతిపెద్ద సంస్థానమైన హైదరాబాద్ సంస్థానం ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం మరియు కర్ణాటక లోని బీదర్ వరకు మహారాష్ట్రలోని నాందేడ్ వరకు నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతూనే ఉంది జల్ జంగిల్ జమీన్ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అనే నినాదాలతో దొడ్డి కొమురయ్య కొమురం భీం చాకలి ఐలమ్మ స్వామి రామానంద తీర్థ సురవరం ప్రతాపరెడ్డి రావి నారాయణరెడ్డి షోయబుల్లాఖాన్ రామకృష్ణారావు బూర్గుల ఆరుట్ల కమల భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం పుచ్చలపల్లి సుందరయ్య ప్రభాకర్ రావు ఇలాంటి ఎంతోమంది తెలంగాణ సాయుధ పోరాట యోధులు మరియు ప్రజలు యువకులు రైతులు రైతు కూలీల అలుపెరుగని వీరోచిత పోరాటం ఫలితంగా నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమం బలపడింది నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రజాకార్ల నాయకుడు కాసిం రజ్వి ప్రధాని లాయకలి ఏం చేయాలో దిక్కు లేని స్థితిలో ఉండగా ఉక్కుమనిషి భారతదేశ మొదటి హోం మంత్రి సర్దార్ వల్లబ్ బాయ్ పటేల్ గారి ప్రత్యేక చొరవతో ఆపరేషన్ పోలో ద్వారా పోలీస్ చర్య చేపట్టి నిజాం రజాకారులతో సైనిక చర్య ఫలితంగా నిజాం రాజు దిగివచ్చి హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం చేసిన రోజు సెప్టెంబర్ 17 1948అంటే నిజానికి దేశానికి స్వతంత్రం వచ్చిన కూడా మన ప్రస్తుత తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 17, 1948 రోజున ఈ దేశంలో సమైక్యం చెంది మువ్వన్నెల జెండా సగౌరవంగా ఎగిరింది. తెలంగాణ ప్రజలకు భారత యూనియన్ తో సమైక్యత జరిగిన రోజు ఈ రోజు కాబట్టి ఈరోజును భారత రాష్ట్ర సమితి పార్టీ జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు బాలగంగాధర్ సయ్యద్ హుస్సేన్ బొడ్డు రాజశేఖర్ దారం సురేష్ కొత్తూరు భరత్ తాటికాయల సుభాష్ వార్డ్ మెంబర్ పాషా దుబాయ్ శీను పిప్పర శీను విజయ్ సామ్రాట్ రాజేందర్ నాని రొడ్డ మురళి గాండ్ల సంతోష్ దర్శన్ రాజా గౌడ్ పిప్పర పెద్ద సాయన్న ఆకుల సాయిలు నరేష్ జైపాల్ భోగన్న నాగరాజు అశోక్ షబ్బీర్ వాజిద్ ఇర్ఫాన్ కిషన్ భోజన్న దేవి దాస్ అశోక్ ప్రసాద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## వేల్పూర్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి



వేల్పూర్, బతుకమ్మ :మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టారు. విశ్వకర్మ భగవాన్ కు ప్రత్యేక పూజలను చేసి స్వీట్లను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ మొండి అశోక్, విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు.మండాజీ దయాకర్, ఉపాధ్యక్షులు జమలగిరి గంగయ్య, కార్యదర్శి వన్నెల సురేందర్, జమలగిరి క్యాషి యర్ జమలగిరి రాజేందర్, సలహాదారులు ప్రసాద్, గంగాధర్, అన్వేష్, విట్టల్, సాగర్, రాజ్ వీర్, సంఘ సభ్యులుతదితరులు పాల్గొన్నా రు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి స్వీట్లు పంచ ుకొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సర్పంచ్ నుండి అశోక్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు.మండాజీ దయాకర్. ఉపాధ్యక్షులు జమలగిరి గంగయ్య కార్యదర్శి వన్నెల సురేందర్. .జమలగిరి క్యాషియర్ జమలగిరి రాజేందర్ సలహాదారులు ప్రసాద్. గంగాధర్. అన్వేష్. విట్టల్. సాగర్. రాజ్ వీర్. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ఏర్గట్ల,బతుకమ్మ, ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా తోర్తి గ్రామం లో గ్రామ సర్పంచ్ కౌడ భూమేష్ అధ్వర్యం లో గ్రామంలోని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల ఆర్ఐ రవి, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాహుల్,గ్రామ పాలనా ఆదికారి భూమన్న,ఉపసర్పంచ్ సుమన్ గౌడ్,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రేషన్ షాప్ డీలర్ గంగా శంకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బస్వాపూర్ గ్రామ యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

భిక్కనూర్,బతుకమ్మ బస్వాపూర్ గ్రామ యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గాని గురువారం ఏర్పాటు చేశారు. గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంకా రాజేశ్ ను నియమిస్తూ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ నియామక పత్రాన్ని అందజేశారు.గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షుడు రమేశ్ ప్రధాన కార్యదర్శులువంకా తరుణ్, ఎరుకల చంద్రంకార్యదర్శులు డప్పు నితిన్, ఎర్రోళ్ల అక్షయ్ కోశాధికారి జుట్టరాజుముఖ్య సలహాదారులు కమ్మరి ఈశ్వరయ్య, నాగని నందు సలహాదారులువంకా వరుణ్, నాగని వేణుసోషల్ మీడియా కోఆర్డినేటర్ రామగల్ల అక్షయ్ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని యువతను ప్రజాసేవ వైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుడుం పద్మ స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె మల్లేశం, మాజీ అధ్యక్షుడు చింతనూరి సిద్ధరాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుడుం జీవన్, భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల బాబు, ఉపాధ్యక్షుడు తుడుం భూషణం, కాంగ్రెస్ నాయకులు ఎల్లం, ముత్తొన్నోల కిష్టయ్య, రామగల్ల స్వామి, జిట్టా రాజు, మిద్దె లోకేష్, తుడుం ప్రదీప్, బాలకృష్ణ, సిద్ధగిరి, పోచమైన రాజు, ఈశ్వర్, ప్రణయ్ తదితరులు ఉన్నారు



# పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం. బాన్సువాడ డివిజన్ రైస్ మిల్లర్లు.



బాన్సువాడ, బతుకమ్మ : రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్లు చేపట్టిన సమ్మెకు మద్దతుగా బాన్సువాడ డివిజన్‌కు చెందిన రైస్ మిల్లర్లు గురువారం నిరసన చేపట్టారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బాన్సువాడ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మిల్లర్లు తమ సమస్యలు, ప్రధాన డిమాండ్లను తహసీల్దార్‌కు వివరించారు. రాష్ట్ర రైస్ మిల్లర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకటించిన 13 ప్రధాన డిమాండ్లకు మద్దతుగా బాన్సువాడ డివిజన్ మిల్లర్లు కూడా సమ్మె కొనసాగిస్తున్నట్లు తెలిపారు.మిల్లులపై ఆకస్మిక దాడులు, విజిలెన్స్ తనిఖీల పేరుతో వేధింపులను నిలిపివేయాలని వారు కోరారు. 2014 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న సివిల్ సప్లయిస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కస్టమ్ మిల్లింగ్ రైస్ విధానంలో శాస్త్రీయంగా టెస్ట్ మిల్లింగ్ నిర్వహించి, ఖరీఫ్, రబీ సీజన్లకు వేర్వేరు ప్రమాణాలను నిర్ణయించాలని కోరారు. మిల్లింగ్ చార్జీలను క్వింటాకు రూ.150కు పెంచాలని, పాత గన్నీ బ్యాగుకు రూ.11 చెల్లించాలని, ఖాళీ బస్తాలు, స్క్రాప్ బస్తాలకు నిర్ణీత ధర చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.డిఫాల్ట్‌పై విధిస్తున్న 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేయాలని, రబీ 2022–23 ధాన్యానికి గిట్టుబాటు ధర నిర్ణయించి రైస్ రికవరీ శాతాన్ని సవరించాలని కోరారు.అలాగే రైస్ మిల్లులకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమ హోదా కల్పించి 200 హెచ్‌పీ వరకు ఎల్‌టీ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌సీఐ నాణ్యత తనిఖీల పేరుతో అధిక కోతలు విధించకుండా చర్యలు తీసుకోవాలని, డ్యామేజ్, రంగు మారిన బియ్యం, నూకల విషయంలో 15--20 శాతం మినహాయింపు ఇవ్వాలని కోరారు. బాయిల్డ్ రైస్‌పై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని మిల్లర్లు విజ్ఞప్తి చేశారు.బకాయిలు విడుదల చేసి, తమ డిమాండ్లను పరిష్కరించే వరకు మిల్లులు తెరవబోమని రైస్ మిల్లర్లు స్పష్టం చేశారు.

రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు సెప్టెంబర్ 12 నుంచి సమ్మె కొనసాగుతోందని, ఇందులో భాగంగా బాన్సువాడ డివిజన్‌లోని అన్ని రైస్ మిల్లులు బంద్ పాటిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ మిల్లర్లు నాగులగామ వెంకన్న గుప్తా, బెజుగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్‌హౌజ్‌ల పేరుతో భూ దోపిడీ






### తెగించి పోరాడితేనే హక్కులు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఆనాడు హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాజుల అండ చూసుకుంటూ దొరలు, దేశ్‌ముఖ్‌లు, పటేళ్లు వేలాది, లక్షలాది ఎకరాల భూమిని కలిగి, వాటిలో ప్రజలతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ రాచరిక పాలన సాగించారు. ప్రస్తుత పాలకులు అధికారాన్ని అడ్డుపెట్టు కుని ఫామ్‌హౌజ్‌ల పేరిట వందలాది ఎకరాల భూ దోపిడీకి పాల్పడుతున్నారు. భూ సీలింగ్ చట్టం ప్రకారం మిగులు భూములను పేదలకు పంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. లేకుంటే ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంల ఫామ్‌హౌజ్‌లను పేదలతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 10వ తేదీ నుంచి చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు గురువారం తో ముగిశాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని నాందేవ్‌వాడ లో గల పార్టీ కార్యాలయం నుంచి దేవీరోడ్, నెహ్రూ పార్క్, గాంధీచౌక్, బస్టాండ్, రైల్వేస్టేషన్ మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా, జడ్పీ హెచ్‌ఎస్ మీదుగా తిరిగి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నిర్వహించిన వారోత్సవ సభలో బుర్రి ప్రసాద్ మాట్లాడారు. దున్నేవాడిదే భూమి అనే నినాదాన్ని కమ్యూనిస్టులు ఇచ్చారని, ఆ పిలుపునకు అనుగుణం గానే 1977లో అప్పటి కేంద్ర ప్రభుత్వం అసైన్‌మెంట్ చట్టాన్ని తీసుకొచ్చి పేదలకు భూములు పంపిణీ చేసిందని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టుల ఆధ్వర్యం లో తెలంగాణ ప్రజలు, రైతులు సాయుధులై దొరలు, స్వాములు, పటేల్, పట్వారీలపై తిరగబడ్డారని వివరించారు. అయితే నాటి పోరాటాన్ని వక్రీకరిస్తూ దాని ఘనత కమ్యూనిస్టులకు దక్కకూడదన్న దురాలోచనతో బీజేపీ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. నాటి పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా వక్రీకరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. నిజాం నిరంకుశత్వంతో పాటు దొరల ఆగడాలకు వ్యతిరేకంగా హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఏకమై సాగించిన మహత్తర పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని గుర్తు చేశారు. ఈ పోరాటంలో సుమారు 4 వేల మంది వీరమరణం పొందారని తెలిపారు. నాడు పన్నుల పేరుతో ప్రజలను నిలువుదోపిడీ చేస్తే, నేడు ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. కొత్త రకాల పన్నులను తీసుకొస్తూ కార్మికులు, ఉద్యోగుల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లు చేపడుతున్నారని విమర్శించారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాల పెంపు చేపట్టడం లేదన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు మాట్లాడుతూ దేశంలో ప్రజలను మళ్లీ బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. నాడు జాగీర్దార్ల వద్ద ప్రజలను బానిసలుగా మార్చి పనిచేయించారని, నేడు బడా పెట్టుబడిదారు ల వద్ద కట్టు బానిసలుగా పనిచేసేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట రాములు, పల్లపు వెంకటేష్, శంకర్ గౌడ్, కొండ గంగాధర్, సురేష్, అనిత, శ్రీదేవి, గణేష్, తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సిర్పలింగం ఆధ్వర్యంలో ఆలపించిన బండేనక బండి కట్టి 16 బండ్లు కట్టి పాట పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

# పిచ్చి మొక్కలతో నిండిన ఎంపీడీవో ఆఫీస్


### ఎంపీడీవో కార్యాలయం వెలుపల, లోపల అల్లుకున్న పిచ్చి మొక్కలు

భిక్కనూర్,బతుకమ్మ భిక్కనూర్ మండల అభివృద్ధికి కేంద్రంగా ఉండాల్సిన ఎంపీడీవో కార్యాలయమే అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరింది. కార్యాలయం లోపల, బయట పిచ్చి మొక్కలు, తీగలు దట్టంగా అల్లుకుపోయి అధ్వాన్నంగా మారింది.భవనం గోడలకు పగుళ్లు వచ్చి ప్లాస్టర్ ఊడిపోతోంది. బయట ప్రహరీ వరకు పిచ్చి మొక్కలు పెరిగి అడవిలా మారింది. ఏకంగా వెంటిలేటర్ గుండా తీగలు నేరుగా కార్యాలయం లోపలికి చొచ్చుకొచ్చాయి.

దీంతో కార్యాలయ సిబ్బంది పాములు, తేళ్లు, విషపురుగులు వస్తాయేమోనని భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. మండలంలోని అభివృద్ధి పనులు, ఉపాధి హామీ, పంచాయతీ పాలన వ్యవహారాలన్నీ ఇక్కడి నుండే జరగాల్సి ఉండగా, కార్యాలయానికే దిక్కులేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, కార్యాలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, భవనానికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.





## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

### ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ



బాన్సువాడ, బతుకమ్మ : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అదేవిధంగా బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాసుల విజయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడికి పట్టం

మోర్తాడ్, బతుకమ్మ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించడంలో ముందుండి ప్రభుత్వ పథకా లను పేద ప్రజలకు అందించడంలో తనవంతు కృషి చేస్తూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించడంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు గురజాల నర్సారెడ్డి. శెట్ పల్లి గ్రామానికి చెందిన నర్సారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మోర్తాడ్ మండలం ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు అలాగే జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నర్సారెడ్డి నియామకంతో స్థానిక ప్రజలు గ్రామంలో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి పెట్టుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల కన్నీరు తురువడంలో తన చేయి ఎప్పుడు ముందుంటుందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్, ముత్యాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్మ రంజిత్, దేవేందర్, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మైనార్టీ బాలికల గురుకులంలో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ.

### విద్యార్థినులకు అందుతున్న వసతుల పరిశీలన. విద్యాబోధన, భోజన నాణ్యతపై ఆరా.



బాన్సువాడ. బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ గురుకుల పాఠశాలను మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, భోజన సదుపాయాలను ఆయన పరిశీలించారు.విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన తరగతి గదులు, ఇతర సౌకర్యాలతో పాటు భోజన నాణ్యతను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషిని కమిషనర్ గంగాధర్ అభినందించారు. విద్యార్థినుల విద్యాభివృద్ధి, సౌకర్యాల విషయంలో ఇదే విధమైన శ్రద్ధ కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సుల్తానా గౌస్, వార్డు ఆఫీసర్ అరవింద్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో

## జాతీయ జండా ఆవిష్కరణ



మాక్లూర్, బతుకమ్మ : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మాక్లూర్ లో గురువారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ బూరోల్ల అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, సొసైటీ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొని జెండాకు వందనం చేశారు. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికిన చారిత్రాత్మక రోజు అని, ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆకాంక్షిద్దామన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీ విద్య బదిలీ.



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీవిద్య బదిలీపై బోధన్ కు వెళ్లారు. మేనేజర్ శ్రీ విద్య బ్యాంకులో అందరితో మమేకమై విశేష సేవలు అందించారని ఖాతాదారులు అన్నారు. విధి నిర్వహణలో సమర్థంగా పనిచేసి ఖాతాదారుల మన్ననలు పొందారని, ఆమె మునుముందు పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఏర్గట్ల కస్తూర్బా గాంధీ పాఠశాలలో బిజెపి నాయకుల చే విద్యార్థులకు పండ్ల పంపిణీ



ఏర్గట్ల,బతుకమ్మ, ఏర్గట్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.సేవా కార్యక్రమంలో భాగంగా కస్తూర్బా గాంధీ స్కూల్ విద్యార్థినులకు పండ్లను పంపిణీ చేసిన సందర్భంగా బీజేపీ మాజీ ఏర్గట్ల మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి మాట్లాడు తూ,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఏర్గట్ల మండలంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేసి,వారి విద్యాభి వృద్ధి,ఆరోగ్యం, భవిష్యత్తు విజయాల కోసం ఏర్గట్ల కస్తూర్బా గాంధీ పాఠశాల బాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఏర్గట్ల మాజీ మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, శ్రీనివాస్, సంజయ్,వంశి, గంగేశ్వర్,కిరణ్,సంతోష్, ప్రసాద్,ఘన శ్యామ్, మారుతి,రత్నయ్య, మరియు కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఐటిఐ వాకింగ్ అసోసియేషన్

## నూతన కార్యవర్గం ఏర్పాటు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్ లో గల ఐటిఐ మైదానంలో వాకింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గురువారం మైదానంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా గుండాల పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శిగా మోహన్ గైక్వాడ్, కోశాధికారిగా సీతారాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేందర్,?ప్రచార కార్యదర్శిగా బొడ్డు గంగా ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మాదాని చంద్రకాంత్, పల్ల పండరి, తాళ్ల లింగం ,ప్రవీణ్, కాలూరు నరసయ్య, బంగారు రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. సంయుక్త కార్యదర్శులుగా మామిడి రాములు, పసుల లక్ష్మణ్, వినిశెట్టి శశి కుమార్, రామడుగు శ్రీనివాస్, సోమ భాస్కర్, ఓం రాజ్, ముఖ్య సలహాదారులుగా చెరుకు లక్ష్మణ్, వరప్రసాద్, బుస్సాపూర్ శంకర్, బాబా శ్రీనివాసులు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా అల్లాడి రవి, లక్ష్మీనారాయణ, చేర్యాల రాజు, అయిత ప్రవీణ్, దత్తు, బాలరాజ్, బున్ని మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 27న నగరంలోని ఆర్యన్ ఫంక్షన్ హాల్ లో జరిగే సర్వసభ్య సమావేశంలో నూతనంగా ఏర్పడిన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఐటిఐ గ్రౌండ్ అభివృద్ధి, స్వచ్ఛంద కార్యక్రమాలతో పాటు పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమంలో ఈ కమిటీ చురుకుగా పనిచేస్తుందని సభ్యులు తెలిపారు.



# ఏసీబీకి పట్టించిన పోలీసుల ఆన్ లైన్ ఆర్డర్స్

### లంచంతో పాటు ఆన్ లైన్ అర్డర్‌లు ఇవ్వలేక ఏసీబీ ని ఆశ్రయించిన బాధితడు


### 5 లక్షల లంచం తీసుకున్న సీఐ,ఎస్ఐలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ

హైదరాబాద్, బతుకమ్మ : పిడిఎస్ బియ్యం అక్రమ దందా పై కేసులు నమోదు చేసిన పోలీసులు, స్టేషన్ బెయిల్ కోసం లంచం డిమాండ్ చేసారు. లక్షల రూపాయలు లంచం తీసుకుంటూనే అది చాలదు అన్నట్టు ఆన్ లైన్ ఆర్డర్స్ కోసం బాధితుడిని వేధించారు. దానితో బాధితుడు ఏసీబీ ని అశ్రయించాగా గణేష్ బందోబస్త్ లో రాత్రి వేళ రూ. 5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులుఎస్ఐ ని ఆయన ద్వారా లంచం డిమాండ్ చేసిన సీఐ లను అరెస్ట్ చేసారు. పూర్తి వివరాలు...రేషన్ బియ్యం కేసులో స్టేషన్ బెయిల్ కోసం 10 లక్షలు డిమాండ్ చేశాడు కీసర సిఐ ఆంజనేయులు, ఎస్సై జ్ఞానేంద్ర రెడ్డి.. అటు ఇటు బేరం ఐదు లక్షల కి కుదిరింది. ఈలోగా నిందితుడు వద్ద నుంచి బిర్యానీలు, డ్రింక్స్‌అంటూ ఇలా అనేక రకాలుగా అతడికి ఆర్డర్ పెట్టేవాళ్ళు. లంచం ఇచ్చేదికాక మళ్లీ ఈ రకమైన వేదింపులు.. ఇవి తట్టుకోలేక ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు బాధితుడు . కీసర చెరువు వద్ద వినాయక నిమజ్జనంలో ఉన్న ఎస్సైజ్ఞానేందర్ రెడ్డి లంచం మొత్తం అక్కడకు తెచ్చి ఇవ్వమన్నాడు. సీఐఆంజనేయులు కూడా అక్కడే ఉన్నాడు. వినాయక నిమజ్జనం సాక్షిగా ఐదు లక్షలు లంచం తీసుకుంటు ఉండగా , ఏసీబీ అధికారులు మాటేసి వెంటనే పట్టేశారు. అయితే లంచం తీసుకున్న మహానుభావులు కెమికల్ టెస్ట్ చేయించుకోకుండా పరుగులు పెట్టారు. ఏసీబీ అధికారులు వెంబడించి, పట్టేసి ఎలాగైతేనేమి ఇద్దరికీ కెమికల్ టెస్ట్ చేయించి అరెస్టు చేశారు.



## ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించి సేవలు పెంచండి

### ట్రైనీ కలెక్టర్ సురేష్ పామూరి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించి నాణ్యమైన సేవలు అందించాలని, విధుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ జవాబు దారి తనం కలిగి ఉండాలని ట్రైనీ కలెక్టర్ సురేష్ పామూరి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు గురువారం ట్రైనీ కలెక్టర్ సురేష్ పామూరి వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ బి.రాజశ్రీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ మన పరిధిలో కాపాడగలిగే ప్రతి ప్రాణాన్ని, మాతా శిశు మరణాలను కాపాడాలని అన్నారు. జిల్లా ఉప వైద్యాధికారులు, వైద్యాధికారులు, సూపర్ వైజర్ అధికారులు, క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలను రాండంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు ప్రతిరోజు గృహ సందర్శన చేయాలని తెలియజేశారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని విడివిడిగా ప్రత్యేక ఏజెండాతో సమీక్ష నిర్వహించాలన్నారు. పీహెచ్సీ స్థాయిలో అందించే అన్ని ఆరోగ్య సేవల రికార్డులను అప్డేట్ చేయాలని, రోగ నిర్ధారణ శిబిరాలను తరచుగా నిర్వహించాలని అన్నారు. విధుల్లో ఉన్న వైద్యాధికారులపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తించరాదని అట్లా ఎక్కడైనా సంభవిస్తే డిఎన్ఎచ్ఓ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. బయో మెడికల్ జీవ వ్యర్థాలను నియమ నిబంధనల కనుగుణంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏజెన్సీ వాహనాలలో మాత్రమే తరలించాలని ఎక్కడపడితే అక్కడ మునిసిపల్ చెత్త చెదారంలో వేయరాదన్నారు. ప్రతి ఆశ తన యొక్క విధుల గురించి తెలుసుకోవాలని, పీహెచ్సీల వారీగా సోషల్ మీడియా అకౌంట్లో నిర్వహించిన కార్యక్రమాలను పోస్ట్ చేయాలన్నారు. ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుతూ శ్యామ్ మామ్ చిన్నారులను గుర్తించి, జి జి హెచ్ లోని ఎన్ఆర్సికి రిఫర్ చేసి చికిత్స అందించడమే కాకుండా వారిని ఫాలో అప్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సూపరిండెంట్ (డిసిహెచ్ఎస్) డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, జిల్లా ఉప వైద్యాధికారులు విద్య, డాక్టర్ రవీందర్, డాక్టర్ సికందర్, వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రోగ్రాం అధికారులు, వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం

భీమ్ గల్, బతుకమ్మ :మండలంలోని సుదర్శన తండా గ్రామంలో గురువారం చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల అర్హత కొరకు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ ప్రక్రియ ను ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భీమ్ గల్ మండలంలో 27 గ్రామ పంచాయతీలకు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్ల ఇంటికి వెళ్లి రెండు మూడు గ్రామాలకు ఒక అధికారి నియమించి ఆ అధికారి చే వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టి అర్హత గల లబ్ధిదారులను ఎంపిక చేసి పెన్షన్ మంజూరి కొరకు జిల్లా కలెక్టర్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 25 వరకు కొనసాగుతుందని, పెన్షన్ దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు అందుబాటులో ఉండి పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు



## ఏసీబీ వలలో ఎస్టీఓ ఏసీటీఓ

### మధ్యవర్తి ద్వారా లక్ష లంచం తీసుకుంటూ పట్టివేత



రంగారెడ్డి, బతుకమ్మ : రిటైర్డ్ ఉద్యోగి కి రావలిసిన బెనిఫిట్ లను అందించాలి, సస్పెన్షన్ కాలం కు వేతనం అడ్జెస్ట్ మెంట్ కోసం లంచం తీసుకుంటూ సబ్ ట్రెసరీ ఆఫీసర్, అసిస్టెంట్ సబ్ ట్రెసరి ఆఫీసర్ లు మధ్యవర్తి ద్వారా లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సబ్ డివిజన్ ట్రెసరీ కార్యాలయం పై గురువారం ఏసీబీ అదికారులు దాడి చేశారు. ఒక రిటైర్డ్ ఉద్యోగికి రావలసిన బెనిఫిట్స్ కోసశీ ఎస్ టీఓ లక్ష్మయ్య, ఏసీటీఓ కావాలి అనురాధ లు రూ. 2.50 లక్షల లంచం డిమాండ్ చేసారు. మధ్యవర్తి ఒడ్డె జంగయ్య ద్వారా రూ. 1 లక్ష లంచంగా తీసికుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురు ని అరెస్ట్ చేసి ఏసీబీ కోర్ట్ లో హాజరు పరుచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది.





## ఏర్గట్ల స్కూల్లో సోహం

### ఆర్ఐఏ ఆధ్వర్యంలో ప్రాక్టికల్ వర్క్షాప్ విజయవంత-

### ( ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి )

ఏర్గట్ల,బతుకమ్మ, ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్ ఐ ఏ) ఆధ్వర్యంలో, భారత్ క్రాస్ సహకారంతో ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్షాప్ ద్వారా పాఠశాలలో తొలిసారిగా రోబోటిక్స్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ విద్యను పరిచయం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మొత్తం 76 విద్యార్థులు పాలొన్నారు. వీరిలో 36 బాలికలు,40 బాలురు ఉన్నారు. విద్యార్థులకు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక అంశాలు,ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు,మోటార్లు, సర్క్యూట్ బిల్డింగ్, రోబోటిక్ పార్ట్స్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యక్ష శిక్షణ అందించారు. విద్యార్థులు స్వయంగా సర్క్యూట్లు రూపొందించడం,రోబోటిక్ మోడళ్లను నిర్మించడం, వివిధ ప్రాక్టికల్ యాక్టివిటీల్లో పాల్గొనడం ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకున్నారని,ఈ వర్క్షాప్ విద్యార్థుల్లో సృజనాత్మకత,సమస్య పరిష్కార నైపుణ్యాలు, జట్టు భావన మరియు సాంకేతిక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిందని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి తెలిపారు. వర్క్షాప్ ముగింపు సందర్భంగా విద్యార్థులకు జవతీఅటఅఘ్ఫ్వం శీట ్ఖుతీఅఎఅజూఫ్అశీఅ అందజేశారు,పాఠశాలలో రోబోటిక్స్ కార్యకలాపాలు నిరంతరం కొనసాగేందుకు రోబోటిక్స్ ప్రాక్టీస్ కిట్ను పాఠశాలకు,అలాగే రోబోటిక్స్ క్లబ్ సభ్యులందరికీ "Essentials of Robotics & AI" హ్యాండౌట్లను అందజేసినందుకు యాజమాన్యానికి ప్రధానోపాధ్యాయులు కృష్ణ చారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్,ప్రసాద్, సమిత,రాజేందర్,విజయ్ కుమార్,గంగాధర్,ప్రవీణ్, జ్యోతి,ట్వింకిల్,గంగ మోహన్,శ్యామల, కృష్ణవేణి,రిషిక పాల్గొన్నారు

## శివదేవ్ సేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపించిన గణపతికి ప్రత్యేక పూజలు

సదాశివనగర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో శివదేవ్ సేన ఆధ్వర్యంలో వినాయక ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా శివ దేవ్ సేన సభ్యులు ముందుండి గణనాథుడిని మండపాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. శివ దేవ్ సేన ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి ప్రత్యేక చందాలు వసూలు చేయకుండా, గల్లీలోని ప్రజలు తమకు తోచిన విధంగా సహకారం అందిస్తూ వినాయక ఉత్సవాలను నిర్వహించడం విశేషంగా నిలుస్తుంది. గల్లీలోని ప్రతి ఒక్కరి సహకారంతో శివ దేవ్ సేన సభ్యులు ఐదు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యంగా ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. చిన్న వయసు నుంచే ఐక్యమత్యంతో ముందుకు వచ్చి వినాయక ఉత్సవాలను నిర్వహించడం పట్ల గల్లీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శివదేవ్ సేన సభ్యులు ఐక్యతను సేవాస్ఫూర్తిని గల్లి ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు. గడ్డ శ్రీశాంత్, ఊరడి మధు, ఊరడి మానించరణ్, ఎండి సమీర్, సాకలి, సతీష్, జింక రిత్విక్, ఈదులయ్య శ్రీజన్, ఊరడి రితిక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మోడి జన్మదినం సందర్భంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



కామారెడ్డి, బతుకమ్మ : నరేంద్ర మోదీ 76వ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో దేవునిపల్లి హనుమాన్ ఆలయంలో మోడి ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు దేశ సేవలో ఉండాలని పూజ చేయించి ఆశీర్వాద దీపం వెలిగించి, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ప్రజా జీవితంలో గుజరాత్ ముఖ్య మంత్రిగా, దేశ ప్రధానిగా 25 సంవత్సరాల కాలం అంకిత భావంతో పని చేస్తూ భారత్ ను విశ్వగురువుగా నిలబెట్టడమే లక్ష్యంగా అహర్నిశలు పని చేస్తున్న నరేంద్ర మోదీ 76 వ జన్మదిన సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వాద దీపం వెలిగించారు. ఆయన మరోమారు ప్రధానిగా అయ్యి దేశ సేవలో పునితుడవుతాడని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి బీజేపీ కార్యకర్త తన ఇంటిలో సాయంత్రం దీపం వెలిగించి ఆయన ఆరోగ్యంగా ఉండాలని పూజా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.

## అవసరాలకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించుకోవాలి

### ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్

భీమ్ గల్, బతుకమ్మ :మహిళా సంఘాలల్లో ఉన్న ప్రతి కుటుంబం యొక్క కనీస అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా సమావేశంలో చర్చించి తధానుగుణంగా ప్రణాళికను రూపొందించుకోవాలని ఎంపిడీఓ గంగుల సంతోష్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో వివో ఏ లకు విపిఆర్ పి ప్రణాళిక తయారీ కోసం గ్రామస్థాయిలో ప్రతి కుటుంబ అవసరాన్ని గుర్తించి ప్రధాన ప్రణాళికల్లో వర్గీకరించి అత్యంత అవసరమైన అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేయడం విపిఆర్పి ప్రాణానికి తయారీ ఉద్దేశమని అన్నారు. దీని కొరకు అన్ని శాఖల అధికారులతో అక్టోబర్ రెండు రోజు అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రాధాన్యతను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రమీల, ఏపీఓ నరసయ్య, సీసీలు , వివోఏలు పాల్గొన్నారు



## నిజామ్ సర్కార్ లొంగిపోయిన రోజే తెలంగాణ విమోచన దినోత్సవం



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :నిజామ్ సర్కార్ కు వ్యతిరేకంగా విరో చితంగా పోరాడిన తెలంగాణ ప్రజల పోరాటపటిమ పేరెన్నికగన్నదని నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లాకోర్టు చౌరస్తాలో జాతీయ పతకాన్ని ఎగురవేసిన అనంతరం ఆయన మాటా డారు. భారత దేశానికి బ్రిటిష్ వలస పాలకుల నుండి స్వాతంత్రం సిద్ధించిన సంవత్సరం కాలం తరువాత తెలంగాణ సంస్థనానికి నిజామ్ పాలన నుండి విముక్తి లభించిందని ఆయన పేర్కొన్నారు. నిజామ్ ఉసిగొల్పిన రజాకార్ల రాక్షసకాండతో ఎంతోమంది ప్రజలు అమరులు అయినారని అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం తెలంగాణ ప్రజలు చేశారని తెలిపారు. దేశ హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత సైన్యంను తెలంగాణకు పంపించి నిజామ్ సర్కార్ ను, రజాకార్లను అంతంచేసి భారత యూనియన్ లో కలిపివేసి తెలంగాణ నిజామ్ విముక్తి ప్రధాత అని నల్ల సుభాష్ రెడ్డి వివరిం చారు. న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ నిజామ్ సర్కార్ తెలంగాణ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి వేసి క్రూరమైన పాలన చేశాడని అన్నారు. నిజామ్ నిరంకుశాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి తెలంగాణకు స్ఫూర్తిదాత అయ్యారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బిట్ల రవి, ఆశ నారాయణ,నిషాంత్ ఆస్టిన్, పిల్లి శ్రీకాంత్, రెంజర్ల సురేష్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.






# మోదీ పాలనలో అన్ని రంగాల్లో దేశాభివృద్ధి

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

## మండల బీజేపీ ప్రెసిడెంట్ అరె రవీందర్

భీమ్ గల్, బతుకమ్మ :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో అన్ని రంగాల్లో భారత దేశం అభివృద్ధి చెందిందని మండల బీజేపీ ప్రెసిడెంట్ అరె రవీందర్ అన్నారు. గురువారం ప్రధాని మోడీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ముచ్కూరు గ్రామ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొడిగేళ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పల్లికొండ ప్రసాద్‌లతో కలిసి గ్రామంలో పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, పేదల సంక్షేమం, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలకు అంకితం చేయడమే ఆయనకు అందించే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ  పిలుపుతో కొనసాగుతున్న 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం స్ఫూర్తితో మొక్కలు నాటామని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**బడా భీమ్ గల్ లో......**

మండలంలోని బడా భీమ్ గల్ గ్రామంలో బీజేపీ నాయకులు మోడీ జన్మదినాన్ని నిరాడంబరంగ నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు యోగేశ్వర నరసయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి పల్లికొండ ప్రసాద్,బిర్రు రామకృష్ణ,మండల కార్యదర్శి గణేష్, నర్సాగౌడ్, సీనియర్ నాయకులు జక్కుల కార్తీక్, బద్దం సంజయ్, ఏగోళం శ్రీనివాస్ గౌడ్, మగ్గిడి సాయి, బాలయ్య, అభిలాష్, ఇదపు అజయ్, కేర్రోల్ల గంగారెడ్డి, హరీష్,బీజేపీ నాయకులు కాట్లే లింగం,రజిని కాంత్,కొట్టాలఅశోక్,మచ్చగంగాదర్,రాజకుమార్,ప్రశాంత్, తదితర నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పచ్చల నడుకుడలో ఘనంగా మహా గణపతి పూజ

వేల్పూర్, బతుకమ్మ : మండలంలోని పచ్చల నడుకుడ గ్రామంలోని మున్నూరు కాపు గుడాల సంఘం ఆధ్వర్యంలో మహాగణపతి పూజను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడాల సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము గణపతి విగ్రహాన్ని నిలుపుకొని ప్రతిరోజు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రత్యేకంగా సంఘ సభ్యులు అందరూ ఉదయము నుండి వినాయకునికి పురోహితులు శివకుమార్ శర్మ వేదోచ్చారణాలతో మహాగణపతి పూజ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ వినాయకుని ప్రతిమను గత పది సంవత్సరాల నుండి నిలుపుకోవడం జరుగుతుందని దీని ద్వారా మాకు ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వసిస్తున్నామని అన్నారు. ఈ పూజా కార్యక్రమానికి ఉదయం నుండి మహిళా భక్తులు సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రతి సంవత్సరం వినాయకుని ప్రతిమను నిలుపుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు గుడాల సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, ఎ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం ఖాళీ కడుపుతో వ్యాయామం చేస్తే కొవ్వు ఎక్కువగా కరుగుతుందా.. నిజమెంత..?

ఉదయం నిద్రలేచిన వెంటనే ఏమీ తినకుండా వ్యాయామం చేయడం వల్ల శరీరంలో నిల్వ ఉన్న కొవ్వు ఎక్కువగా వినియోగమవుతుందని చాలామంది నమ్ముతారు. అందుకే బరువు తగ్గాలని కోరుకునేవారు ఖాళీ కడుపుతో నడక, జాగింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేస్తుంటారు. అయితే ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం ప్రతి ఒక్కరికీ, ప్రతి రకమైన వ్యాయామానికీ సరిపోదు. వ్యాయామం చేసే తీవ్రత, శరీరంలోని శక్తి నిల్వలు, ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యంగా ఎక్కువ తీవ్రతతో చేసే వ్యాయామాల విషయంలో సరైన శక్తి లేకపోవడం వల్ల అలసట, తల తిరగడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది.

**కేలరీల సమతుల్యత ముఖ్యం..**

రాత్రి 8 నుంచి మరుసటి రోజు ఉదయం వరకు సుమారుగా 10 గంటల పాటు ఆహారం తీసుకోకుండా ఉన్న తర్వాత ఉదయం శరీరంలో కాలేయంలోని నిల్వ కార్బోహైడ్రేట్లు కొంతవరకు తగ్గిపోతాయి. ఇన్సులిన్ స్థాయిలు కూడా తక్కువగా ఉంటాయి. దీంతో శరీరం శక్తి కోసం నిల్వ ఉన్న కొవ్వు ఆమ్లాలను ఎక్కువగా ఉపయోగించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. తక్కువ నుంచి మితమైన తీవ్రతతో చేసే నడక, తేలికపాటి జాగింగ్, సున్నితమైన యోగా వంటి వ్యాయామాల్లో ఖాళీ కడుపుతో ఉన్నప్పుడు కొవ్వును ఇంధనంగా ఉపయోగించే శాతం పెరుగుతుంది. అయితే వ్యాయామం చేసే సమయంలో కొవ్వు ఎక్కువగా ఖర్చవడం, దీర్ఘకాలంలో శరీరంలోని కొవ్వు తగ్గడం రెండూ ఒకటే కాదు. దీర్ఘకాలిక బరువు తగ్గుదలలో రోజంతా తీసుకునే, ఖర్చు చేసే కేలరీల సమతుల్యత కీలకంగా ఉంటుంది.

**ప్రతికూల ప్రభావాలు కలిగే అవకాశం..**

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామం కొన్ని సందర్భాల్లో ప్రతికూల ప్రభావాలను కలిగించే అవకాశాలు ఉంటాయి. కాలేయంలోని శక్తి నిల్వలు తక్కువగా ఉన్న సమయంలో అధిక తీవ్రతతో బరువులు ఎత్తడం లేదా వేగంగా వ్యాయామం చేయడం వల్ల శరీరం శక్తి కోసం కండరాల్లోని భాగాలను ఉపయోగించే పరిస్థితి ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ పెరుగుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలు ఉన్నవారిలో ఇది మరింత అలసటకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గితే తల తిరగడం, వికారం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కూడా కనిపించే అవకాశం ఉంటుంది.

**ఆహారంతో సమన్వయం ఉండాలి..**

అందువల్ల వ్యాయామం చేసే విధానాన్ని దానికి తగిన ఆహారంతో సమన్వయం చేసుకోవడం ముఖ్యం. వేగంగా నడవడం, తేలికపాటి సైక్లింగ్, తక్కువ తీవ్రతతో చేసే కదలికలు వంటి వ్యాయామాలను ఆరోగ్యంగా ఉన్న కొందరు వ్యక్తులు ఖాళీ కడుపుతో చేయవచ్చు. అయితే బరువులు ఎత్తడం, అధిక తీవ్రతతో చేసే వ్యాయామాలు, వేగవంతమైన విరామ వ్యాయామాలు లేదా గంటకు పైగా సాగే పరుగులు వంటి వాటికి శరీరానికి తగిన శక్తి అవసరం. ఇలాంటి సందర్భాల్లో వ్యాయామానికి 30 నుంచి 45 నిమిషాల ముందు తేలికపాటి కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# టూరెట్ సిండ్రోమ్ అంటే ఏమిటి.. లక్షణాలు ఎలా ఉంటాయి..?

టూరెట్ సిండ్రోమ్ ఉన్నవారు బహిరంగ ప్రదేశాల్లో తమకు వచ్చే అసంకల్పిత కదలికలు, శబ్దాలను కొంతకాలం అదుపులో ఉంచగలిగినప్పటికీ, అందుకోసం వారు తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ పరిస్థితిలో కనిపించే టిక్స్ అంటే పదేపదే జరిగే కదలికలు లేదా శబ్దాలు. ఇవి వ్యక్తి పూర్తిగా తన ఇష్టంతో చేసే చర్యలు కావు.

కొంతసేపు వాటిని అణచివేసిన తర్వాత ఇంటికి చేరుకున్నప్పుడు ఒక్కసారిగా ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే బయట ప్రశాంతంగా కనిపిస్తున్నారని ఆ వ్యక్తికి టూరెట్ సిండ్రోమ్ లేదని భావించడం సరైంది కాదు.



**లక్షణాలు ఎలా ఉంటాయి..**

టూరెట్ సిండ్రోమ్ లక్షణాలు ప్రతి ఒక్కరిలో ఒకేలా ఉండవు. కొందరిలో కళ్లను పదేపదే మూయడం, భుజాలు ఎగరేయడం, ముఖ కదలికలు వంటి కదలికలు కనిపిస్తే, మరికొందరిలో అనేక కండరాలు కలిసి పనిచేసే సంక్లిష్ట కదలికలు కనిపిస్తాయి. గొంతు సరిచేసుకోవడం, ముక్కు పీల్చడం, పదాలు లేదా శబ్దాలను పునరావృతం చేయడం వంటి శబ్ద సంబంధమైన టిక్స్ కూడా ఉంటాయి. ఒత్తిడి, నిద్రలేమి, అనారోగ్యం వంటి పరిస్థితులతో టిక్స్ తీవ్రత పెరిగే అవకాశం ఉంటుంది. అయితే సంగీతం వాయించడం, క్రీడలు ఆడడం వంటి పనుల్లో పూర్తిగా నిమగ్నమైనప్పుడు కొందరిలో టిక్స్ తక్కువగా కనిపిస్తాయి.

**లక్షణాలను అణచివేయడం వీలు కాదు..**

ఈ లక్షణాలను అణచివేయడం సాధ్యమైనప్పటికీ అది సులభమైన ప్రక్రియ కాదు. టిక్స్ వచ్చే ముందు గొంతులో ఏదో పేరుకుపోతున్నట్లుగా లేదా ప్రత్యేకమైన ఒత్తిడి అనిపిస్తుంది. ప్రవర్తనా చికిత్స ద్వారా ఇలాంటి ముందస్తు సంకేతాలను గుర్తించడం, టిక్స్ ఎప్పుడు ఎక్కువగా వస్తాయో తెలుసుకోవడం, వాటికి బదులుగా మరో స్పందనను ఉపయోగించడం నేర్పిస్తారు. ఉదాహరణకు గొంతు సరిచేసుకునే టిక్ వచ్చే ముందు నెమ్మదిగా ముక్కుతో శ్వాస తీసుకోవడం, నోరు మూసి ఉంచడం వంటి పద్ధతులు ఉపయోగించవచ్చు. ఇలా శరీరంలోని సహజమైన స్వీయ నియంత్రణ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా టిక్స్ తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నిస్తారు.